క్లుప్తంగా

రాజ్యసభ సభ్యుడిని కలిసిన నాయకుడు



పర్వతగిరి : రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన అనిల్‌కుమార్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనిల్‌కుమార్ యాదవ్‌కు అనిల్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

ఏసీపీని కలిసిన ఎంసీపీఐ(యూ) నాయకులు



నర్సంపేట : స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్‌ను ఎంసీపీఐ(యూ) నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు మాషుక్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్ పాల్గొన్నారు.

సీఐ రమణమూర్తికి సన్మానం



నర్సంపేట రూరల్ : నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో టౌన్ సీఐ రమణమూర్తిని విద్యార్థి సంఘాల నాయకులు శనివారం సన్మానించారు. తొలుత ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ధరావత్ సుభాశ్, బానోత్ శోభన్, అజ్మీర రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు..



పర్వతగిరి : ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాలోతు శంకర్‌ను మండల ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, ఎంపీఓ శ్రీనివాస్, ఎంపీటీసీలు మాడుగుల రాజు, కోల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు పోగులకొండ వేణును అతడి నాన్నమ్మ ఇటీవల మృతి చెందిన క్రమంలో ఆ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎంపీటీసీ ఐత రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

మండలంలోని వెంకటేశ్వరపల్లిలో గూబ శేషయ్య మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

19న సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1987–88 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఈనెల 19న ఉదయం 9 గంటలకు సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నారు. ఈ మేరకు ఆ బ్యాచ్ టెన్త్ విద్యార్థుల ఆర్గనైజింగ్ కమిటీ బాధ్యులు పాఠశాల ఆవరణలో సరస్వతిదేవీ విగ్రహ ప్రతిష్ఠాపనకు అనుమతి కోరుతూ ప్రధానోపాధ్యాయుడికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీ బాధ్యులు మాట్లాడారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 1987–88వ టెన్త్ బ్యాచ్ విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

వ్యక్తిపై కేసు

నల్లబెల్లి : మండలంలోని అర్వయ్యపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో మొక్కలు ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నైనాల నగేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని బిల్ నాయక్ తండాకు చెందిన మాలోత్ నమ్ము పల్లె ప్రకృతి వనంలోకి అక్రమంగా ప్రవేశించి జేసీబీతో రూ.80 వేల విలువైన మొక్కలు ధ్వంసం చేశాడు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలు

దుగ్గొండి : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్‌కు తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. దుగ్గొండికి చెందిన పులి పైడయ్య ట్రాక్టర్ పత్తి బస్తాల లోడుతో వరంగల్‌లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తుండగా గ్రామ శివారులోని హైస్కూల్ సమీపంలో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. దీంతో డ్రైవర్ పైడయ్యకు గాయాలయ్యాయి. ఇదే సమయంలో అటుగా వస్తున్న దుగ్గొండి సీఐ శ్రీనివాస్ ఘటన స్థలానికి వెళ్లి అంబులెన్స్‌కు సమాచారం అందించి పైడయ్యను ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నర్సంపేట రూరల్:విద్యార్థులతో ఉపాధ్యాయులు



నల్లబెల్లి : స్కూల్ డైరెక్టర్లతో విద్యార్థులు



పర్వతగిరిలో..



దుగ్గొండిలో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఆ స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ప్రధానోపాధ్యాయురాలుగా రోష్ని, డీఈఓగా రుత్విక్, ఎంఈఓగా నిఖిల్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు కిరణ్, రమేశ్, రవీందర్, నాజ్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

గోపనపల్లి జెడ్పీ హైస్కూల్‌లో..

పర్వతగిరి : మండలంలోని గోపనపల్లి జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధించారు. హెచ్‌ఎంగా బోయిని శ్రావ్యశ్రీ, డీఈఓగా బెల్లం స్నేహ, ఎంఈఓ కొలిపాక శృతిక, ఉపాధ్యాయులుగా రశ్మిత, శివకుమార్, ఆకాశ్, శివప్రసాద్, అరుణేశ్వర్, శ్రీజ, రక్షిత, అక్షిత, శృతి, ప్రణయ్, పూర్ణచందర్, శ్రావణి, ధనుష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జె.లింగమూర్తి మాట్లాడారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, రమేశ్, గఫార్, సదానందం పాల్గొన్నారు.

విశ్వజనిత్ స్కూల్‌లో..

మండల కేంద్రంలోని విశ్వజనిత్ స్కూల్‌లో డీఈఓగా అఫీజా, ఎంఈఓగా యాస్మిన్, ప్రిన్సిపాల్‌గా వైష్ణవి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు.

కాకతీయలో..

నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెంలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ హైస్కూల్‌లో డీఈఓగా అవంతికారెడ్డి, ఎంఈఓగా వెన్నెలశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా ప్రదీప్‌కుమార్, సంజున, వైస్ ప్రిన్సిపాల్‌గా తేజస్విని బుష్యేంద్ర వ్యవహరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మేడవరపు కమలాకర్ రావు మాట్లాడారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పానుగోటి రామారావు, గాదె రాజిరెడ్డి, హెచ్‌ఎంలు గాదె రణధీర్‌రెడ్డి, మహ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూవిజన్ స్కూల్‌లో..

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలోని న్యూవిజన్ హైస్కూల్‌లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతులు బోధించారు. కరస్పాండెంట్‌గా ఎరుకల లాహిని, హెచ్‌ఎంగా వెలిశోజు సంస్రిత, డీఈఓగా వంశీ, ఎంఈఓగా అభినయ్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పోరెడ్డి నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి



నల్లబెల్లి : సభలో మాట్లాడుతున్న స్వప్న



నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న తహసీల్దార్

నల్లబెల్లి : గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో తలపెట్టిన అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అధికారులను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఊడుగుల సునీత అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు పలు అంశాలపై చర్చించారు. కన్నారావుపేటలో శంకుస్థాపన చేసిన రాష్ట్రస్థాయి హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్ పనులు ప్రారంభించాలని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా కొత్తగా ఇళ్ల నిర్మించుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని, ఎస్‌డీఎఫ్ నిధులతో మంజూరైన వీఓ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులు, ట్రైబల్ వెల్ఫేర్, సీఆర్‌ఆర్, ఎంఆర్‌ఆర్ నిధులతో ప్రారంభమైన బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేలా ప్రభుత్వం అధికారులను ఆదేశించాలని కోరారు. సభ్యుల ప్రతిపాదన మేరకు పలు తీర్మానాలను ఎంపీపీ ఆమోదించారు. సభలో ఎంపీడీఓ నర్సింహమూర్తి, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, ఎంపీటీసీలు, స్పెషలాఫీసర్లు పాల్గొన్నారు.

దామెరచెరువులో మట్టి దందాపై చర్యలు

నర్సంపేట రూరల్ : మండలంలోని దామెరచెరువులో జరుగుతున్న మట్టి దందాపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విశ్వప్రసాద్ తెలిపారు. నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోతె కళావతి అధ్యక్షతన నిర్వహించగా రాజుపేటలోని దామెర చెరువులో మట్టి దందాపై పట్టించుకోవడం లేదని సభ్యులు తహసీల్దార్‌ను నిలదీశారు. వాహనాలను సీజ్ చేశామని, చెరువును పరిశీలించాలని ఐబీ, పోలీస్ శాఖలను ఆదేశించామని ఆయన చెప్పారు. ముత్తోజిపేట ఎంపీటీసీ సాంబరెడ్డి, రాజుపేట ఎంపీటీసీ వీరన్న వ్యాఖ్యలపై ఏఓ స్పందించారు. సబ్సిడీపై రైతులకు యంత్రాలు అందించే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రాజుపేటలో పల్లె దవాఖాన నిర్మించి ఆర్నెళ్లు గడచినా ప్రారంభించడం లేదని ఎంపీటీసీ చెప్పగా ప్రారంభిస్తామని వైద్యాధికారి అరుణ్ చెప్పారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందించే సేవలపై వివరించాలని చెప్పారు.

పోస్టల్ పథకాలతో అధిక వడ్డీ



మాట్లాడుతున్న పోస్ట్‌మాస్టర్ రాజేందర్

నర్సంపేట : పోస్ట్ ఆఫీసుల్లో లభిస్తున్న పథకాలతో ప్రజలకు అధిక వడ్డీ లభిస్తుందని స్థానిక పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్ తెలిపారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోస్టాఫీస్‌లో అనేక రకాల పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సేవింగ్స్ ఖాతా, రికరింగ్ డిపాజిట్, టర్మ్ డిపాజిట్, బాలికలకు సుకన్య ఖాతాలు, బాలురకు పీపీఎఫ్ ఖాతాలు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఖాతాలు, మహిళలకు మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలు, కేవీపీ ఖాతాలు, అనేక రకాల ఇన్సూరెన్స్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పోస్టల్ సిబ్బంది ఇంటింటి ప్రచారం చేస్తున్నారని చెప్పారు. పోస్ట్ ఆఫీసుల్లో లభిస్తున్న సేవలపై ప్రజలు అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని కోరారు. పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్లు సురేశ్, రాజన్, వీరభద్రయ్య, సురేశ్, సంపత్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట : కేక్ కట్ చేస్తున్న నాయకులు



వర్ధన్నపేట : కేక్ కట్ చేస్తున్న ఆంగోతు అరుణ



ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

సాక్షి నెట్‌వర్క్ : నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, నెక్కొండ, దుగ్గొండి, ఖానాపురం, సంగెం, గీసుకొండ, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, తదితర మండలాల్లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ కార్యాలయాల్లో నాయకులు కేక్ కట్ చేశారు. పలు చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. సీఎంగా కేసీఆర్ అందించిన సేవలను నాయకులు గుర్తు చేశారు.



సంగెం : పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



దుగ్గొండి: గిర్నిబావిలో..



ఖానాపురంలో..



రాయపర్తిలో..



నల్లబెల్లి : కేక్ కట్ చేస్తున్న పెద్ది స్వప్న

పోలీస్ సేవలపై అవగాహన అవసరం



గీసుకొండ:విద్యార్థులతో పోలీసులు, తదితరులు



నల్లబెల్లి : మాట్లాడుతున్న ఎస్సై నైనాల నగేశ్

గీసుకొండ : పోలీసుల సేవలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఎస్సై వెంకన్న తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ‘బేటీ బచావో.. బేటీ పడావో’ కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం సందర్శించి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసుల విధులు, షీ టీములు, ఫ్రెండ్లీ పోలీసింగ్, తదితరాలపై ఎస్సై వెంకన్న అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే 100కు డయల్ చేసి పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీహెచ్‌ఈడబ్ల్యూ ఎస్‌ఎఫ్‌ఎల్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు వి.నిర్మల, కే.నిర్మల, ఆశవర్కర్ రజిత, పీఈటీ కృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థినులు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చట్టాలపై విద్యార్థులకు ఎస్సై నగేశ్ అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. తక్షణ సహాయం కోసం 100కు ఫోన్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మహిళా సాధికారిత కేంద్రం మిషన్ జిల్లా కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీల్లో నెట్ ఏర్పాటు చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్

పర్వతగిరి : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నర్సరీల్లో నెట్ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ శంకర్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సరీల్లో ఏర్పాటు చేసిన బ్యాగుల్లో విత్తనాలు పెట్టాలని, అన్ని గ్రామ పంచాయతీల నుంచి కనీసం వంద మంది ఉపాధి హామీ కూలీలు పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా మంచినీటి పైపులైన్లకు మరమ్మతులు చేయించాలని తెలిపారు. ఏపీఓ సుశీల్‌కుమార్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉపాధి హామీకి రానున్న ఆర్థిక సంవత్సరానికి సరిపడా సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ తయారు చేసుకోవాలన్నారు.

టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నెక్కొండ : మండలంలోని వివిధ పాఠశాలలను నోడల్ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలోని బృందం శనివారం సందర్శించి పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల రికార్డులను పరిశీలించింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడారు. విద్యార్థులకు అభ్యాసన సామర్థ్యాలకు అనుగుణంగా పాఠశాలల్లో కేటాయించిన ఇంటర్నల్ మార్కుల రికార్డులను తనిఖీ చేశామన్నారు. మార్కుల కేటాయింపులో పకడ్బందీగా వ్యవహరించాలని హెచ్‌ఎంలకు సూచించారు. కార్యక్రమంలో బి.శ్రావణ్‌కుమార్, కె.ఇమ్మానుయేలు, పెద్దకొర్పోలు హైస్కూల్ హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, కేజీబీవీ ఎస్‌ఓ సునీత, సీఆర్పీ రమేశ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం, కోనాపురం, ఉప్పరపల్లి కేజీబీవీలో ఇంటర్నల్ మార్కులను అధికారులు బైరి సరళ, మానుపాటి పాపమ్మ ఆధ్వర్యంలో పరిశీలించారు. విద్యార్థుల ఫార్మటివ్ అసెస్‌మెంట్, మార్కుల రికార్డ్స్, బుక్ రివ్యూ, ల్యాబ్ యాక్టివిటీస్, క్రియేటివ్ ప్రాబ్లమ్స్, కోకరిక్యులర్ యాక్టివిటీస్‌తోపాటు పలు అంశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో టీం సభ్యులు పోలెపల్లి రవి, వేముల కిషోర్, ఎర రవీందర్, జగన్‌మోహన్, సంతోశ్‌కుమార్, సురేశ్, హెచ్‌ఎంలు తేజావత్ జయ, సలీమ్, రవీందర్, మిట్టపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్

గీసుకొండ : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో బయోలాజికల్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో వంచనగిరి మోడల్ స్కూల్ విద్యార్థిని బి.తేజస్విని ప్రథమ బహుమతి సాధించగా 8వ తరగతి విభాగంలో మొగిలిచర్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని టి.శ్రీవాణి విజేతగా నిలిచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు సబిత, టి.రవిచందర్, విజేందర్, పీఈటీ ముఖర్జీ, శ్యామ్, సీఆర్పీ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన ఐత లక్ష్మణ్‌కు అతడు గతేడాది ఆగస్ట్ 31న పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఎస్సై వడ్డే సందీప్‌కుమార్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. లక్ష్మణ్ సెల్‌ఫోన్ పోగొట్టుకోగా ఈనెల 17న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని చెప్పారు. ఈ క్రమంలో సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించి పోలీసు సిబ్బంది అతడి మొబైల్ ఫోన్‌ను గుర్తించి సేకరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ తూళ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

‘జాతీయ స్థాయి’లో విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట రూరల్ : జాతీయ స్థాయి కరాటే పోటీల్లో స్థానిక శివానీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన వారిని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, డైరెక్టర్లు కంభంపాటి ప్రతాప్, శ్రీరాం కిరణ్, బాలాజీసాయి, విశ్వనాథ్ పాఠశాల ఆవరణలో శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేందర్ మాట్లాడారు. ఈనెల 11న నర్సంపేటలో జరిగిన నేషనల్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో అండర్–13 విభాగంలో స్కూల్ విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించినట్లు వివరించారు.

అక్కాచెల్లెళ్లు పోలీసులే..



శిరీష



పావని

చెన్నారావుపేట : పేదరికం చదువుకు అడ్డుకాదు.. పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్నారు అక్కాచెల్లెళ్లు. మండలంలోని అక్కల్‌చెడ శివారులోని కట్టయ్యపల్లికి చెందిన జిడ్డి దుర్గయ్య–దుర్గమ్మ దంపతులకు కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె వివాహం చేశారు. రెండో కుమార్తె శిరీష కానిస్టేబుల్(సివిల్)గా తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. మూడో కుమార్తె పావని.. అక్క శిరీషను ఆదర్శంగా తీసుకుని ఎలాగైనా పోలీస్ కావాలనే లక్ష్యాన్ని ఎంచుకుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు, అమీనాబాద్ గ్రామంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఇంటర్, మహబూబాబాద్‌లోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది. అనంతరం 2022 సంవత్సరం ఏప్రిల్‌లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ రావడంతో దరఖాస్తు చేసుకుంది. అన్ని ఈవెంట్లలోనూ ప్రతిభ కనబర్చింది. 2023 సంవత్సరం అక్టోబర్ 4న ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఓపెన్‌లో ఏఆర్ విభాగం కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది. ఈనెల 18న రిపోర్ట్ చేయాల్సి ఉందని, 19 నుంచి హైదరాబాద్‌లో ట్రైనింగ్‌కు వెళ్లాల్సి ఉందని పావని తెలిపింది. కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించిన పావనిని స్థానికులు అభినందించారు.

డీఎల్పీఓగా బాధ్యతల స్వీకరణ



నర్సంపేట రూరల్ : నర్సంపేట డీఎల్‌పీఓగా పవన్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎల్‌పీఓగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు హుస్నాబాద్‌కు బదిలీపై వెళ్లగా భద్రాచలంలో విధులు నిర్వహించిన పవన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ పవన్‌ను ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓలు సునీల్ కుమార్ రాజ్, శ్రీధర్, రవి, ప్రకాశ్ పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు.

గంగదేవిపల్లిలో పీజీ విద్యార్థుల అధ్యయనం



గీసుకొండ : మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగదేవిపల్లి గ్రామంలో హైదరాబాద్‌లోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ విభాగం ఎంఏ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ గవర్నెన్స్ ఫైనల్ ఇయర్ (పీజీ) విద్యార్థులు శనివారం సందర్శించి అధ్యయనం చేశారు. విద్యార్థులకు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాశ్‌చంద్ర, ఫాజియా ఖానమ్ పాల్గొన్నారు.

‘లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాలి’



కూలీలతో మాట్లాడుతున్న జయంత్‌లాల్

సంగెం : త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల 21వ వార్డు సభ్యుడు ఆర్పీ.జయంత్‌లాల్ కోరారు. ‘గావ్ ఛలో అభియాన్’లో భాగంగా మండలంలోని సోమ్లాతండా, తీగరాజుపల్లి గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలోని బృందం శనివారం పర్యటించింది. ఈ సందర్భంగా జయంత్‌లాల్ మాట్లాడారు. పదేళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో సాధించిన అభివృద్ధిని వివరించారు. మరోసారి మోదీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమాల్లో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగరాజు కృష్ణ, నాయకులు కిరణ్, ప్రభాకర్, రంగు రామస్వామి, మామిండ్ల రమేశ్ పాల్గొన్నారు.